

సాయంత్రం ఆఫీసునుంచి వస్తూ  ఇంట్లోకి వెల్తున్న వాడల్లా కాస్తా ఆగి, గేటుకు కట్టిన పోస్టుడబ్బాను చెక్ చేద్దామనుకొని డబ్బా తెరిచాడు దేవేంద్ర.

మామూలుగా ఉత్తరాలు రావు. వచ్చేవన్నీ కొరియర్లే, పార్శిల్లే అందరికీ తలావొక సెల్‌నెంబర్ వొచ్చేసింది కదా. ఇక ఉత్తరాలు రాసుకునే వాళ్ళెవరున్నారు! అలవోకగా డబ్బా తెరిచిన దేవేంద్ర ఆశ్చర్యపోతూ ఒక బ్రౌన్ కలర్ కవర్‌ను బయటికితీసాడు. వొచ్చి ఎన్ని రోజులైందో మరి! చూసుకోలేదు. 'ఆన్ గవర్నమెంట్ సర్వీసు' అనే సీలువేసి కింద డిస్పాచ్ చేసింది. 'ఆల్ ఇండియా రేడియో' అని యింకో సీల్ వుంది. నాకెలా వొచ్చిందబ్బా ఈ కవర్ అని ఆశ్చర్యపోతూ కవర్ తెరిచాడు. ఫలానా తేదీ మీ రచనను ప్రసారం




చేస్తాం. రికార్డింగ్‌కు ఫలానా తేదీన రండీ అని రేడియో స్టేషన్ నుంచీ ఆహ్వానం. దేవేంద్ర ఒక్కక్షణం ఆనందమూ ఆశ్చర్యమూ కలగలిసిన అనుభూతుల్లో మునిగి తేలాడు. ఇంకో పక్క అనుమానం కూడా వేసింది. తనలాంటి వారికి యిలాంటి ఆహ్వానం అందుతుందా అనుకొని కవర్‌పై అడ్రస్‌ను ఇంకోసారి పరీక్షించుకున్నాడు. సందేహం లేదు. తన పేర వొచ్చినకవరే! అంటే ఆలిండియో రేడియో వాళ్ళకు తను రైటర్ అని తెలిసిందన్నమాట.




# ఏదో కథ

## జి.వెంకటకృష్ణ



ఎవరు చెప్పారో! వాస్తవానికి దేవేంద్ర తనను తాను చిన్నపాటి రచయితగానే పరిగణించుకుంటాడు. అడపాదడపా మాత్రమే కథలు రాస్తుంటాడు. అందులోనూ తనను తాను సీరియస్ సాహిత్య ప్రేమికుణ్ణని అనుకుంటూ ఒకటి రెండు రాసినా ఆణిముత్యాల్లాంటివి రాయాలనుకుంటూ గవ్వల్ని యేరి కూర్చుతూంటాడు. దానికితోడు దేవేంద్ర సంచలనాత్మక కథలు రాసే కమర్షియల్ రచయితా కాదు. పోటీలకు కథలు పంపి ప్రసిద్ధుడవ్వాలనుకునే సీరియస్ రచయితా కాదు.

తనలాంటి చిన్నస్థాయి రచయితకు ఆకాశవాణిలో కథ చదవమని ఆహ్వానం అందితే దాన్ని మామూలుగా నమ్మలేకపోయాడు. తీరా అది నిర్ధారణ అయ్యాక, తన బాల్యంనుంచీ రేడియోతో వున్న అనుబంధాలన్నీ గుర్తొచ్చి వుక్కిరిబిక్కిరి అయ్యాడు. చిన్నతనంలో ఉదయం నిద్రలేస్తూ విన్న ఎం.ఎస్.సుబ్బలక్ష్మిగారి సుప్రభాతమో, రామారావుగారి సుందర కాండో, లేదా భక్తిగీతాలో యిప్పటికీ విన్నట్లే అనిపిస్తున్నాయి. ప్రాంతీయ వార్తల తర్వాత 7 గంటల తెలుగువార్తలూ, మధ్యాహ్నం 12 గంటలకు కార్మికలోకంలో చిన్నక్కా ఏకాంబరం ముచ్చట్లూ, ఆదివారం మధ్యాహ్నం విన్న నాటకాలూ, సాయంత్రం 7 గంటల తెలుగువార్తలూ రాత్రి 9కి స్పాట్‌లైట్ తర్వాత తెలుగుపాటలూ ఆ జ్ఞాపకాలన్నీ ఏ పురా తన కాలానివో లాగా పురాజ్ఞాపకాలుగా లీలగా విన్పిస్తుంటే ఏమై పోయాయా రోజులు అనుకున్నాడు. ఇప్పుడు అసలు రేడియో వింటున్నాడా? విన్నా ఎఫ్.ఎం రేడియో ప్రసారం చేసే మసాలాలు. ఇది చాలా హాట్‌గురూ. ఉల్లాసంగా, ఉత్సాహంగా అంటూ వూదరగొట్టే మాటలు తప్ప. చిన్నతనంలో జీవితంలో భాగమైన రేడియోలో బాలానందం ఎంత జ్ఞానం ఇచ్చిందో ఎంత ఆనందాన్నిచ్చిందో, లలిత గీతాలు ఎన్ని వూయలలూపాయో గుర్తుకు రాసాగాయి. దేవేంద్రకు తను రేడియోలో విన్న మట్టిమనిషి నవలా పఠనం చదివిన ఆ స్వరంలోని మాధుర్యం ఇప్పటికీ మనసును తీపి చేస్తూంటుంది. అలాంటి రేడియోలో తన గొంతూ ఎందరికో విన్పిస్తుంది అనే వూహ గొప్ప వుత్తేజాన్నిచ్చింది.

చేతిలో పట్టుకున్న బ్రౌన్‌కలర్ కవర్ కల్గించిన వూహలు మెల్లగా భయంగా పరిణమించాయి అన్ని అనుభూతులు పదిల పరచుకున్న అదే రేడియోలో తను ఏ కథ చదవాలో, ఎలాంటి వస్తువుతో కూడిన కథనో తెలీని అయోమయపు భయం పట్టుకుంది. కవర్ తీసుకొని ఇంటిలోకి పోయి భార్యకు కవర్ చూపిస్తూ.

''సునీతా ఈ కవర్ చూడు రేడియోస్టేషన్ వాళ్ళు పంపారు. కథ చదవమని'' అంటూ చెప్పాడు.

ఆమె ఆనందంగా, ''ఇంకేం వెళ్ళి కథ చదివే

యండీ డబ్బులిస్తారు కదా'' అంది.

'డబ్బుల సంగతి కాదు. అసలు నా దగ్గర కథుంటే కదా చదవడానికి, ఏ కథ చదవాలి అని కదా నా భయం'' అన్నాడు.

''కథ చదవమంటే భయమెందుకండీ ఏదో వొకటి రాసేయండి'' చాలా తేలికగా అని తన పనిలో మునిగి పోయిందామె.

అవును యింతకీ ఎప్పుడు చదవాలో అని కవర్ తీసి తేదీ చూసుకున్నాడు దేవేంద్ర. సరిగ్గా 5 రోజులుంది. 5 రోజుల్లో కథ రాసేయాలి. దాన్ని తీసుకెళ్ళి చదవాలి.

చదవడం అంటే సామాన్యమా, కథనైనా కవిత్వాన్నైనా శ్రావ్యంగా చదవాలి. నాటకాభినయంతో, మంచివాచకంతో, మోడ్యులేషన్‌తో చదవాలి కదా అదంతా తనకురాదే అనే దిగులొకవైపు, ఎలాంటి కథ రాయాలి అనే సందేహమొక వైపు దేవేంద్రను పట్టుకున్నాయి. దాంతో ఇప్పటికిప్పుడు కథ రాయాలి కదా అన్న వొత్తిడిలో మునిగిపోయాడు దేవేంద్ర.

దేవేంద్రలాంటి యువరచయితల్ని వెంటాడుతున్న సమస్య సామాజిక స్పృహ. దాంతోపాటు ఒక పోటీ, వొక వొత్తిడికూడా. ఇప్పుడు యువ రచయితలందరికీ, సమకాలీన సమాజం ఎదుర్కొంటున్న సమస్యల మీద ఎవరూ రాయని కొత్తకథ కొత్త వస్తువుతో కొత్త దృక్కోణంతో రాసి దాన్ని అచ్చేసుకోవాలనీ, అది పదిమంది దృష్టిలోకి వెళ్ళి ప్రశంసలు అందు కోవాలనీ ఆరాటం.

నింపాదిగా జీవితలోతుల్లోంచి జాలువారే పాత తెలుగు కథా మాస్టర్ల వొరవడి వొకటి మాయమయి, తాజా రోజూ సమస్యల మీద హాట్ హాట్ చిప్స్‌లాంటి కథల్ని వొండుతున్న కాలమిది. ఆ కాలప్రవాహంలో మునిగి గల్లంతవకుండా ఈదాలంటే, తన ప్రదర్శన పదిమంది చూసి మెచ్చుకునేలా వుండాలంటే పిల్లి మొగ్గలాంటిదేదో ఒకటి కాకుండా, గాఢమైన కథొకటి రాసి చదవాలి.

ఇలాంటి ఆలోచనతోనే దేవేంద్ర మళ్ళీ యింటిలోకి పరిగెత్తి, ''సునీతా సునీతా ఏదైనా ఒక కథ చెప్పవే వెర్రెటీగా మా ఆవిడ చెప్పిన కథ అని టైటిల్ కూడా పెడ్తాను'' అనడిగాడు.

వంట చేసుకుంటున్నామె కాస్తా విసురుగా యిటు తిరిగి, ''ఇన్నేండ్లలో ఒకరోజైనా నాకు వంటలో సాయపడ్డారా? లేదు. మరి అలాంటప్పుడు మీ రచన వంటకానికి నేనెందుకు సాయపడాలి, సాయపడను వెళ్ళండి'' కోపంగా అంది.

''అలాగంటే ఎలా సునీతా నీకు సాయం చేయక పోయుండొచ్చు, కానీ యీ కాయగూరలు తెచ్చిచ్చేదీ, సరుకులు తెచ్చేదీ నేనే కదా, అయినా ఒక విషయం గమనించు. నా రచనలపై నీ విమర్శలు తీసుకుంటున్నాను కదా. ఇప్పటికిప్పుడు చూడూ నన్నెంత తీవ్రంగా విమర్శించావో నాది 'రచనా వంటకమని' ఇంట్లో ఇంత ప్రజాస్వామిక వాతావరణం కల్పించింది నేనే కదా..''

''ఓ యబ్బా ప్రజాస్వామిక వాతావరణం, దేశంలో లాగే ఏడ్చింది గానీ నా పనిలో మీ సాయం లేనప్పుడు నీ పనిలో నా సాయమెందుకు అడుగుతారు'' ఖరాఖండిగా తేల్చేసిందామె.

సరిగ్గా అప్పుడే దేవేంద్ర మదిలో ఒక ఫ్లాష్ వెలిగింది. స్త్రీ వాదం స్త్రీ సమానత్వం ప్రభావంతో తనలాంటి రచయితలో వొచ్చిన మార్పుల మీదే కథ రాసేస్తే బాగుండదా. పాత వ్యవస్థలో పుట్టిపెరిగీ, చదువు ద్వారా, సాహిత్యం ద్వారా స్త్రీవాద ప్రభావంలో కెళ్ళి, జీవితాన్ని మార్చుకున్నట్లుగా కొత్త విలువల వ్యవస్థలోకి వెళ్ళినట్టుగా కథ రాయొచ్చు గదా, ఎవరూ రాయని కథ, అనుకుంటూ.

అలాంటి కథా నిర్మాణంలో దృశ్యాల్ని వెతుక్కుంటుండగానే ''ఏమండీ స్నానం చేసెయ్యండి, నాకాకలిగా వుంది. భోంచేద్దాం గానీ'' వంటింట్లోంచీ పిలుపొచ్చింది.

ఏపాటు తప్పినా సాపాటు తప్పదు కదా అనుకుంటూ పేపర్లు పక్కన పెట్టి పైకి లేచాడు. స్నానంచేసి, భోజనం చేస్తుండగానే ''ఏమబ్బా ఆఫీసరూ వుండవా'' అంటూ ఒక గొంతు విన్పించింది. సుంకన్న అని దేవేంద్రకు బంధువయ్యే రైతు వొకతను, చేతిలో కూతురి లగ్నపత్రిక పట్టుకొని లోనికొచ్చాడు.

''ఆఫీసరూ అని కాదు చిన్నాయనా రైటరూ అని పిలవాల'' అని సునీత చురక అంటించింది. సుంకన్నగారిని కూడా పిలిచి భోజనం వడ్డిస్తూ ''రైటర్లు పోలీసుస్టేషన్లో గదా వుండేది, కేసులు రాసుకుంటారు. మీ ఆయన పోలీసు డిపార్ట్‌మెంట్‌కు ఎప్పుడు పాయెనమ్మా'' నొచ్చుకుంటూ అడిగాడు రైతు సుంకన్న.

''అది కాదులే మామా, కథలు రాసే రైటర్నని ఆమె అంటోంది'' దేవేంద్ర సమాధాన మిచ్చుకున్నాడు.

''అవురా అబ్బాయ్యా, నువ్వు రాసేదేందో రైతుల మీద రాయకూడదా రా, మొన్న మనూర్లో బజారన్న ఆత్మహత్య చేసుకుందామని మందు తాగినా, వాడి అదృష్టం బాగాలేక చావలా, ఆనెంక అప్పులోళ్ళు వొకపక్కా, పోలీసుల్లు వొక పక్క వాణ్ణి ఎన్ని తిప్పలు పెట్టిరో చూస్తివా, అట్లా దొక కథ రాయరాదారా....''

''అట్లానా మామా అన్నితిప్పలు పెట్టిరా, ఎందుకు సావాలనుకొనా ఏందా కథ'' దేవేంద్ర

కవిత

# ఒక మాలి రెండు పూలు

వెతికి వెతికి వేసారిన నా కళ్ళు నిట్టూర్చాయి
దాగిన పెన్సిలు పాపాయి చేతిలో ప్రత్యక్షమై
గోడ కాన్వాసుపై గీయసాగింది
వక్రరేఖలు సమాంతర రేఖలు వృత్తాల్లో
హుస్సేన్ చిత్రాలు ప్రతిఫలించాయేమో
పడిపడి నవ్వింది పక్కకు చూసి నవ్వింది
తల పైకెత్తి నవ్వింది సిగ్గుపడి నవ్వింది
పెన్సిలు జారకుండా వేళ్ళ మడచి
శబ్దంలేని చప్పట్లు చరిసి పద్మాసనం వేసింది
పెన్సిలు కోసం ప్రయత్నిస్తే
బల్లిలా గోడకు అతుక్కుపోయింది
ఉడుం పట్టు పట్టిన వేళ్ళు విచ్చుకోలేదు
పిడికిలి బందిఖానా లోంచి పెన్సిలు బైట పడలేదు!
అంతవరకు దండెంపై వేలాడిన చీర
ఎలా కిందకు దిగిందో తెలియదు కాని
పాపాయి నడుంకు చుట్టుకుంది
పైట నేల పారాడుతూ
తడబడుతు నడకలు వేస్తూ ఉంది
తల్లి వారించే లోగా చీరపాన్పయి
మొగ్గలా ముడుచుకు పోయింది
వేళ్ళను తప్పిస్తే కాళ్ళు కాళ్ళను తప్పిస్తే వేళ్ళు
చీరను చుట్టుకు పోసాగాయి
కాసేపు నవ్వులు కాసేపు ఏడ్పులు
కాసేపు బుజ్జగింపులు కాసేపు చీవాట్లు పడసాగాయి!:
అందకుండా దాచిన బూట్లు
ఎలా హస్తగతమయ్యాయో తెలియదు
బూట్లలో వొదిగిన పాపాయి కాళ్ళు చూస్తే
పడవల్లో పాదాలు మోపినట్లుంది
నడవబోతే బూట్లు కదలడం లేదు
దూదిలాంటి శరీరం
ఎక్కడ గాయపడుతుందోనని ఆపితే
నేను స్పీడు బ్రేకరు అయినందుకు
పాపాయి ఇల్లు పీకి పందిరివేసింది!
నొసట నిండుగా తిలకం దిద్ది
పెదాలతో పాటు గడ్డానికి లిప్‌స్టిక్ పూసి
కనురెప్పలతో పాటు బుగ్గకు
అంటిన కాటుకతో ప్రత్యక్షమై
నన్ను చూసి పాపాయి సిగ్గులు కురిపించింది!
ఇప్పుడు మా ఇంట్లో
ఒక పువ్వు ఇద్దరు మాలీలు కాదు
ఒక మాలి రెండుపూలు
పాపే మాలి
వనమాలి!



–అడిగోపుల వెంకటరత్నమ్

లోని రైటర్ నిద్రలేచి కొత్త కథా అన్వేషణలో పడి, సుంకన్న మామ భోజనం చేస్తుండగా, అతన్ని మాట్లాడిస్తూ అతను చెప్తున్న రైతు కథ వింటూ ఆ తర్వాత బస్టాండు దాకా వెళ్ళి అతన్ని వాళ్ళూరి చివరిబస్‌కు ఎక్కించి ఇంటికి వస్తూ రైతుల గురించి ఆలోచిస్తున్నాడు.

వ్యవసాయదారుడు యిన్నేండ్లుగా మిగిల్చి కుంది ఏమీలేదు. అన్నీ అప్పులే. ఎప్పటికప్పుడు కొత్త అప్పులు. పంట అందగానే పాత అప్పు తీరి కొత్త అప్పు పుట్టడం, పంట పెరిగి చేతికొస్తే పెరిగిన అప్పుకు కోత లేదంటే గాదెల్లోకి ధాన్యం చేరినట్లుగా పత్రాల్లోకి బతుకు అప్పుల్లోకి యిరుక్కోవడం. పిల్లల చదువులూ ఆరోగ్యం ఖర్చులూ, పెళ్ళిల్ల ఖర్చులూ, ఇళ్ళు గడవడాలు అన్నీ పదెకరాల్లో జరగాల. పాత కాలంలో అయితే సదుపాయాలు తక్కువ జీవనప్రమాణాలు చవక, యిప్పుడా వూరారా టీవీలు డిష్‌కనెక్షన్లూ, వాహనాలూ, కాన్వెంటు స్కూళ్ళు వొచ్చి పడ్డాయి. ఇంట్లో టీవీ-డిష్ వుండాలనుకోవడం, పిల్లల్ని నెలానెలా ఫీజులు కట్టి కాన్వెంటు స్కూళ్ళకి పంపాలనుకోవడం సర్వసాధారణమైన కోర్కెలు. అప్పులు చేసైనా పంటకు పెట్టుబడి పెట్టినట్లు పిల్లల చదువుల కోసం, వైద్యం కోసం అప్పులు చేసే రైతుకు చిన్నరోగమొచ్చినా, చెకప్‌ల కోసం వేలకువేలు ఖర్చుపెడుతున్న రైతుకు అప్పులుగాక ఇంకేముంటాయి. ఇన్నింటికీ వున్న పదెకరాలలో పదహైదు ఎకరాల్నుంచీ రాబడి రావాల్సిందే. పంటలు పండకుంటే రైతుమెడకు వురులు అమరాల్సిందే. ఇలాంటి వివరాలతో కొత్త కథ రాస్తే బాగుంటుంది అనుకున్నాడు దేవేంద్ర. కరువు గురించి మాట్లాడకుండా – అంతో ఇంతో పంట పండీ ఆదాయానికి మించిన ఖర్చులతో అప్పుల్లో మునిగి ఆత్మహత్య చేసుకొనే రైత కథ. ఎందరో రైతులు యీ కథను విని తమ కథే ఇదని సహానుభూతిపొందేలా రాద్దామనుకున్నాడు. అదే రేడియోలో విన్పిద్దామనుకున్నాడు

సుంకన్న మామను బస్సు ఎక్కించి ఎంతో ఉత్సాహంతో రైతు విషాధ గాథ రాద్దామనుకుంటూ తన ఇంటిగేటు తీసుకొని లోనికి అడుగు పెట్టాడో లేదో – కొత్త లోకంలోకి అడుగు పెట్టినట్లు మార్మికతకు గురయ్యాడు దేవేంద్ర.

విరబూసిన పండు వెన్నెల్లో కాంపౌండ్ లోపల వనం లాంటి చెట్ల మధ్య సునీత పచార్లు చేస్తూ కన్పించేసరికి –

ఎవరీ వనకాంత దవళ వస్త్రాంబర ధారణియై శుభ్రమారుక పరివేక్షితమై దారి తప్పి తనింట్లోకి వచ్చిందే అనుకుంటూ, ఆ దేవతాదర్శనం చేసుకుంటే ఏమైనా వరాలిస్తుందేమోననే ప్రలోభంతో, ఆమె దగ్గరకు వెళ్ళి ప్రణయ ప్రణామం చేసాడు.

ఆమె కూడా చిద్విలాసంగా అతని ప్రణామాన్ని ఎడమచేత్తో అందుకొని కుడిచేత్తో కొబ్బరి చెట్టున ఆనుకొని వొయ్యారంగా 'ఏం' అన్నట్లు నిలబడింది. అంతే ఆ దృశ్యంతో దేవేంద్రకు ఒక కొత్త కథ గోచరించింది.

ఆరోగ్యకరమైన శృంగారం కొరవడిన యీ దినాలలో, ఎంతసేపూ పుంఖానుపుంఖాలుగా గ్లోబలైజేషన్ అనీ, ఉద్యమాలు అనీ, క్రైమ్ హత్యలనీ, వార్తా పత్రికలూ, టీవీ ఛానెల్లూ వూదరగొట్టేస్తున్న యీ కఠిన కాలంలో మలయ సమీరం లాంటి శృంగార కథ ఎందుకు రాయకూడదు అని దేవేంద్ర మదిలో ఒక కొత్త ప్రలోభం ఒకటి బయలుదేరింది. సామాజిక స్పృహ అతి సాధారణ విషయంగా మారిపోయి రచయితలందరూ రాజకీయ నినాదాల్లాంటి పిడి వాదాలతో కథలు రాస్తున్నప్పుడు తనలాంటి యువ రచయిత శృంగార కథ అందులోనూ భావగంభీరమైన, శుభ్ర శృంగారాన్ని రాస్తే తప్పేముంది అన్న ఆలోచనలతో. అలాంటికథ వొకటిరాసి రేడియో శ్రోతలను మెప్పించాలనే వూహలలో మునిగితేలుతుండగా.

తన ఎదురుగా, పండువెన్నెల పసిడిగాయాలలో ఏమిటి పరధ్యానమన్నట్టుగా సునీత దేవేంద్ర భుజమ్మీద చేయివేసింది.

కథ అల్లుకునే దృశ్యాలు ఎదురుగా ప్రియసఖి చవిచూపిస్తుండగా దేవేంద్ర వూహలలో నుండీ వాస్తవంలోకి జారిపడి సునీత ఆసరాతో పడగ్గదిలోకి చేరి రాత్రిని ఖర్చు పెట్టేసాడు.

తెల్లవారింది – రేడియో వాళ్ళు పంపిన కవరైతే కర్తవ్యాన్ని గుర్తు చేసింది. శృంగార కథ రాస్తావా? రైతు కథ రాస్తావా? అని అయితే యథాతథంగా దైనిందిన యాంత్రికత దేవేంద్రను కప్పేసింది. దేవేంద్ర ఎప్పుడూ అనుకొంటుంటాడు వుద్యోగస్థుల జీవితాలు జిరాక్స్ మిషన్ లాంటివనీ, వాళ్ళ దినాలు జిరాక్స్‌మిషన్‌లోంచీ బయటికి వచ్చే పేపర్ కాపీలని. యాంత్రికంగా నిరంతరం మార్పులేకుండా బయటికెల్తుంటాయి. దేవేంద్ర అనుకోకుండానే రేడియోస్టేషన్ నుంచీ కవర్ అందుకున్న తర్వాత నాలుగు రోజులూ అతనికి తెలీకుండానే జిరాక్స్ మిషన్లోంచీ బయటికెళ్ళే కాపీలులాగా వెళ్ళిపోయాయి. కథ రాయాలనుకున్న దేవేంద్ర మాత్రం మనసులో వందలాది ఇతివృత్తాల్ని రూపొందించుకొని దృశ్యాల్ని అల్లుకొని దేన్నీ పేపర్‌మీద పెట్టకుండానే గడిపేసాడు.

ఇక ఆఖరిదినం మిగిలిపోయింది. రేడియోలో ఎంత నిదానంగా చదివినా పది పన్నెండు నిమిషాలు రావాలంటే పది పేజీల కథ రాయాల్సిందే. పది పేజీల కథ మొదట రఫ్ రాయాలి, దాన్ని ఫేర్ చేయాలి. ఎట్లా ఎట్లా అనుకుంటూ ఇక ఆరోజుకి ఆఫీసుకు సెలవైనా పెట్టేద్దాం అనుకుంటుండగా–

ఉదయమే సునీత అమ్మా నాన్నా.

'అల్లుడూ నువ్వే దిక్కంటూ' దిగబడిపోయారు.

ఇద్దరికీ మోకాళ్ళ నొప్పులు, హాస్పటల్‌కి తీసు



## అనుష్క పోయి.... ఇలియానా వచ్చే ఢాం...ఢాం...ఢాం

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌తో సినిమా అనగానే హీరోయిన్లు ఎగిరి గంతేసి ఒప్పేసుకుంటారు. ఒప్పేసుకుంటారు సరే! పారితోషికం దగ్గరకొచ్చేసరికి పరిస్థితులు మారిపోతాయి. జరిగిందేంటంటే... 'అరుంధతి' తరువాత అనుష్క తన రెమ్యునరేషన్‌ను పెంచేసిన సంగతి తెలిసిందే! పాపం మొన్నటికి మొన్న 'వేదం' నిర్మాత కూడా అనుష్క అడిగినంత సమర్పించుకొని సినిమాను పూర్తి చేసుకున్నాడు. అనుష్కకు ఆయన రోజుకి రెండు లక్షల చొప్పున సమర్పించుకొన్నాడు. ఇదంతా నిన్న, మొన్నటి మాట. ఇప్పటి సంగతికొస్తే.... హిందీలో హిట్ అయిన 'లవ్ ఆజ్ కల్'ను తెలుగులో పునర్మిస్తున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ హీరో. కాగా పవన్ కల్యాణ్ పక్కన మొదట అనుష్కను అనుకొన్నారు. అనుష్క కూడా పవన్ కల్యాణ్ పక్కన చేయడానికి అంగీకరించింది. కానీ ఆమె రెమ్యునరేషన్ విన్న దర్శక నిర్మాతలకి కళ్ళు తిరిగినంత పనైంది. సినిమా పూర్తయ్యేసరికి ఆమె రెమ్యునరేషన్ రెండు కోట్లు దాటుతుండడంతో వెనక్కి తగ్గారు. ఆమె స్థానంలో మరో స్టార్ హీరోయిన్ ఇలియానాను సంప్రదించగా, ఇలియానా పాపం 80 లక్షలకే ఓకే చెప్పేసిందట! అనుష్క కన్నా ఇలియానే బెటర్ అనుకున్న దర్శక నిర్మాతలు షూటింగ్ మొదలుపెట్టడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

కొని పోవాల్సిందే చాలా రోజులుగా అడుగుతు న్నారు. ఇక ఈరోజు సెలవు పెట్టాల్సిందేనని దేవేం ద్రకు అర్ధాంగి హుకుం జారీ చేసేసింది.

ఇక తప్పదు! కథ తప్పిపోయినట్లే అనుకు న్నాడు దేవేంద్ర.

ఆ వుక్రోషంతో.

''సునీతా మీ అమ్మానాన్నలకు మోకాళ్ల నొప్పు లెందుకొచ్చాయో వూహించావా'' అనడిగాడు.

''అందులో వూహించేందుకేముందండీ – మీ రైటర్ల విచిత్రం కాకుంటే, వృద్ధాప్యం వల్ల మోకాళ్ల నొప్పులొస్తాయి గానీ...'' తేలికగా అంది సునీత.

''అది సరే సామాన్యంగా అందరికీ వృద్ధాప్యం వల్ల, మీ అమ్మా నాన్నలకు ఎక్కువగా ఆలోచిం చడం వల్ల మోకాళ్ల నొప్పులొచ్చాయేమోనని నా అనుమానం'' అన్నాడు దేవేంద్ర.

''ఏందండీ మీ తిక్కగాకుంటే ఎవరైనా మెద డుతో ఆలోచిస్తారు గానీ మోకాళ్ళతో ఆలోచిస్తారా అవి అలసిపోవడానికి...'' అంటూ సునీత మధ్య లోనే ఆపేసింది. భర్త వుద్దేశ్యం అర్థమై, వెంటనే కోపంగా.

''అంటే మా అమ్మానాన్న మోకాళ్లతో ఆలోచి స్తారా, మెదడు మోకాళ్ళలోకి జారిపోయిందనా మీ అర్థం, ఎంత అమాయకురాల్నైనా మీ రైటర్ కుతంత్రం బుద్ధిఅర్థం కాదనుకున్నారా'' అంటూ చేతిలో వున్న అట్ల కాడను దేవేంద్ర మీదకు విసి రింది.

దాన్ని క్రికెట్ బంతిలా క్యాచ్ అందుకొని.

''అదికాదు సునీతా నా వుద్దేశ్యం, ఖర్చు గురించి ఆలోచిస్తారని అట్లా అన్నా'' అంటూ తప్పించుకో జూసాడు దేవేంద్ర.

''అంటే మా అమ్మానాన్నా ఖర్చు పెట్టకూడ దని ఆలోచించి, వాళ్ళు మీ మీదపడి ఖర్చు పెట్టి స్తారని మీ వుద్దేశ్యం. అసలు మీకెన్నిసార్లు డబ్బు లిచ్చారో లిస్టు చదవమంటారా, మీరు వేసుకనే డ్రెస్సులూ, మీరు నడిపే హోండా, మీరుకొన్న పుస్తకాలూ, యీ ఇంటి స్థలం కొనడానికీ అన్నీ వాళ్ళ డబ్బులే, మీరే కృతజ్ఞత యింత కూడా లేకుండా అత్తామామలను ఆడిపోసుకుంటు న్నారు...'' ముక్కు చీదింది సునీత, ధారా పాతంగా కళ్ళలో గంగ.

ఒక్కసారిగా దేవేంద్ర వుక్కిరిబిక్కిరి అయిపో యాడు. ఏదో హాస్యం రంగ రిద్దామనుకుంటే దుఃఖాన్ని పులిమానే అనుకొని భార్యను అక్కున చేర్చుకొని ''అది కాదు నా వుద్దేశ్యం సునీతా...'' అంటూ బుజ్జగించి అత్తా మామలను హాస్పటల్‌కి తీసుకెళ్లి రకరకాల స్కాన్‌లూ, టెస్టింగులూ రిపోర్టుల కోసం పడిగాపులతో ఆఖరి దినాన్ని ఖర్చు పెట్టే సాడు. కాలంతో పాటు పాకెట్‌ను కూడా సునీత కన్నీళ్ళను తలచుకుంటూ ఖాళీ చేసుకున్నాడు.

అయితే అంత అనుభవంతో అన్నిసీన్లనూ పండిస్తూ వ్యంగ్యంగా, అత్తా మామలు పిసినారి అల్లున్ని గౌరిగించే కథొకటి రొటీన్‌కు భిన్నంగా వుండే హాస్యకథను ఎందుకు రాయకూడదు అన్న ఆలోచనతో కథను ప్లాన్ చేసుకున్నాడు. కూర్చుంటే ఒక గంటలో రాసేయగలడు.

అయితే దీని నేపథ్యంలోనే యింకో భయంకర మైన కథ కూడా వుంది కదా అని గమనించాడు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో టెస్టింగ్‌ల పేరుతో, రోగాల పేరుతో నిర్దాక్షిణ్యంగా మోసపూరితంగా జనాల జోబిని ఖాళీ చేయించే, చుక్కలు చూపించే కథ రాయొచ్చు కదా అనిపించింది దేవేంద్రకు. పల్లెటూళ్ల నుండీ అక్కడుండే ఆర్‌ఎంపిలకు ఎర వేసి కార్పొరేట్ కోరలకు చిక్కేలా చేయడమనే కుట్ర. ఒక కొత్త కథ. అది రాద్దామనుకుంటూ యిల్లు చేరాడు.


అయితే రాత్రి కథ రాద్దామంటే తన రైటింగ్ టేబుల్ వుండే గదిలోనే అత్తామామలకు పడకలు వేసింది సునీత. వొద్దంటే యింకో యుద్ధం. సరే తమ బెడ్‌రూమ్‌లో రాద్దామనుకొని ప్రయత్ని స్తుంటే, నాలుగుపేపర్లు రాసేసరికి సునీత ఉద యపు కోపాన్ని గుర్తు చేసుకుంటూ పేపర్లను విసిరి కొట్టింది. ఆమె నిద్రపోయాక రాద్దామని దేవేంద్ర నిద్ర నటిస్తే, ఆ నిద్ర నటనలోనే వుదయం దాకా జీవించేసారు. ఉదయం లేచి ఇక కథ కాదనుకున్నాడు. తెగబాధ పడిపోయాడు.

ఇన్నికథల్ని ఆలోచిస్తూ యిన్ని వస్తువుల్ని ఎన్నెన్నో దృశ్యాల్లో ఎన్నెన్నో రూపాల్లో బిగిస్తూ, అన్నింటినీ దోసిళ్ళ సందులోంచీ జారిపోయే నీటిలా జారవిడుస్తూ, సీరియస్ నాన్ సీరియస్ పరిధుల అవతలా, యివతలా మనసును క్రికెట్ బంతిలా బౌన్స్ చేసుకుంటూ ఆలిండియా రేడియో వాళ్ళిచ్చిన గడువు ముందు గుగ్లీకి దొరి కిన వికెట్‌లా దొరికిపోయాడు దేవేంద్ర. కాలం గడిచిపోయింది కథ పేపర్ల మీదికి రాలేదు. వచ్చిన సువర్ణావకాశం, రేడియోలో కథ చద వడం. ఎందరో మహానుభావులు తమ గళాల్ని అందించిన కళా నిలయంలో తనూ గొంతునం దించే అవకాశం పోగొట్టుకుంటున్నాననే బాధ.

ఆ భావంతో దేవేంద్రలో దుఃఖం సుళ్ళు తిరి గింది. ఒక గంట కూర్చుంటే కథ రాసేయగలను అనుకుంటూ వందలాది యితి వృత్తాల్ని కథలుగా అల్లే క్రియను వూహించుకుంటూ గడిపేయడం, ఒక్క ఆలోచననీ పేపర్ మీద పెట్టకపోవడం ఎంత క్రియారాహిత్యమో తెలిసొచ్చి అవమాన పడిపోయాడు.

అయితే ఆ దిగులుతోనే దేవేంద్రకు తన బాల్యంలో తనకెన్నో కథల్ని చెప్పిన అవ్వా తాత గుర్తొచ్చారు. వాళ్ళు ఎలా చెప్పారబ్బా బిగువు తగ్గ కుండా, కథ డొంక దారి పడకుండా అనే ఆశ్చ ర్యంతో పాటు, ఆత్మ విశ్వాసమూ కలిగింది.

కథలు చెప్పే ముసలాళ్ళు పేపర్‌మీద రాసారా, లేదే నోటితోనే కదా అప్పటికప్పుడు ఆశు వుగా వూహించి కదా చెప్పారు. తన తాత అవ్వలే కాదు భారతీయ సాంప్రదాయ కథలన్నీ ఒక ర్నుంచీ ఒకరికి చెప్పడం ద్వారానే అందాయి. ఏడు గురు రాజకుమారులు – ఎండని చేప కథైనా పురా ణాలైనా మొదట చెప్పినవే గానీ రాసినవి కావు. చివరికి వేదాలు జాతక కథలూ కూడా అంతే. రాసేప్రక్రియ తర్వాతది కదా. అంటే కథ మౌఖి కంగా మౌఖిక సంప్రదాయానికి చెందింది అనుకో వడంతో దేవేంద్రలో వుత్సాహం కల్గింది. తాను కూడా రేడియో స్టేషన్ కెళ్ళి తన మనసులో వున్న కథల్లోంచి మంచి కథను విన్పించితే సరి. పురా తన కథా సంప్రదాయాన్ని బతికించుకోవడాని కైనా ఆ పని చేయాల్సిందే. ఆధునిక కథా సరి త్సాగరం ప్రాచీనకళా రూపమైన మౌఖిక కథనం లోనూ వెలువడాలి అనుకుంటూ రికార్డింగ్ స్టూడియో వైపు అడుగులు వేసాడు. ❑




రచయిత సెల్ నెం: **9866559584**